

## మస్తాన్ యాదవ్ ఎలా ఉన్నావ్..
## వెంకటగిరి ఎలా ఉంది

◆ మస్తాన్ యాదవును ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు నాయుడు
◆ నారా చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్

2


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక



తిరుపతి
నెల్లూరు



ఆదివారం మార్చి 3 2024 పేజీలు : 8


# ఓడిపోయేందుకు...
# వైఎస్ జగన్ 'సిద్ధం'




- చంద్రబాబు నాయుడు నెల్లూరులో వైసీపీ ఖాళీ
- నెల్లూరు పార్లమెంట్ మనదే.చంద్రబాబు
- రాజకీయాలకు సింహపురి ప్రత్యేకం
- వేమిరెడ్డి అజాత శత్రువు ▶▶ ప్రజాసేవే ఆయన లక్ష్యం
- వైసీపీ నుంచి వస్తే స్వాగతం ▶▶ టీడీపీ అధినేత చంద్రబాబు
- నెల్లూరులో వైసీపీకి భారీ షాక్... టీడీపీలోకి వేమిరెడ్డి

2

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)





# బడి పిల్లలా.. పని మనుషులా?



- పాఠశాలలో విద్యార్థులతో వెట్టి చాకిరీ
- ఉపాధ్యాయులు గదుల్లో, విద్యార్థులు ఎండల్లో
- విద్యార్థులతో పనులు చేయిస్తున్న ఉపాధ్యాయులు..
- విద్యార్థులతో ఇవేం పనులు సారూ....
- విద్యార్థులతో పాఠశాలలోని ప్రాంగణాన్ని ఊడ్పిస్తోన్న ఉపాధ్యాయులు
- విద్యార్థులకు సంబంధం లేని పనులు చేయిస్తున్న ఉపాధ్యాయులు
- మండుటెండలో విద్యార్థులు నానావస్థలు...
- ఈ పాఠశాలను శుభ్రపరిచేది విద్యార్థులేనా ...▶▶ సిబ్బంది ఎక్కడ...

ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

3



ప్రజాప్రశ్న
ఆదివారం 3 ఫిబ్రవరి 2024

# ఓడిపోయేందుకు వైఎస్ జగన్ 'సిద్ధం'




**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఎన్నికల ముందు అధికార పార్టీ వైఎస్సార్సీపీకి జిల్లాలో భారీ షాక్ తగిలింది. వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టీడీపీలో చేరారు. శనివారం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో వేమిరెడ్డి దంపతులు తెలుగు దేశం పార్టీ కండువా కప్పుకున్నారు. వేమిరెడ్డితో పాటు వైసీపీ నేతలు టీడీపీలో భారీగా చేరారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, మరికొందరు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

–టీడీపీ చేరడం సంతోషం: వేమిరెడ్డి

ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేస్తూనే ఉంటానని ఎంపీ వేమిరెడ్డి అన్నారు. మరింతమందికి సేవ చేయాలనే రాజకీయాల వైపు అడుగేశానని తెలిపారు. టీడీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. "భవిష్యత్‌లో మీ అందరి మద్దతు నాకు అవసరం. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని మంచి పనులు చేస్తా" అని వేమిరెడ్డి వెల్లడించారు.

–నెల్లూరు పార్లమెంట్ మనదే...: చంద్రబాబు

నెల్లూరు పార్లమెంటు స్థానం ఇక మనకే అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లా ఖాళీ అయిపోతోందని.. నెల్లూరు కార్పొరేషన్ కార్పొరేషనే ఖాళీ అయిపోతోందని తెలిపారు. యుద్ధానికి సై అంటూ అంతా ముందుకు వస్తున్నారన్నారు. న్యాయం కోసం పోరాడిన సమర్థ నాయకుడు వేమిరెడ్డి అని కొనియాడారు. రాజకీయాలకు గౌరవం తెచ్చే నేతలను ఎప్పుడూ స్వాగతిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి ప్రశాంతిరెడ్డి టీడీపీలోకి రావడం శుభపరిణామమన్నారు. రాజకీయాల్లో సంపాదించాలని, దుర్మార్గపు పనులు చేయాలనే ఆలోచన వారికి లేదన్నారు. వీపీఆర్ లాంటి వారు రాజకీయాల్లో ఉండటం అవసరమన్నారు. సొంత డబ్బు ప్రజలకి ఖర్చుపెట్టే మనస్థత్వం వీపిఆర్ ది అని... డిప్యూటీ మేయర్ రూప్ కుమార్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని టీడీపీ చీఫ్ తెలిపారు.

–జగన్ ఓ సైకో...

"జగన్ ఒక సైకో. మనమంతా బానిసలం, ఆయనేమో రాజు. ఎవరైనా ప్రశ్నిస్తే వేధించడం. నువ్వు చేస్తానన్న పనులు ఎందుకు చేయవని ఎమ్మెల్యే కోటంరెడ్డి ప్రశ్నిస్తే వేధించారు. నువ్వు ఏం చేసుకుంటావో చేసుకోమని కోటంరెడ్డి పోరాడారు. అహంకారంతో ఇష్టానుసారంగా విధ్వంసం చేసిన వ్యక్తిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఉంది. 5 కోట్ల ఆంధ్రుల కోసం, యువత భవిష్యత్తు కోసం, పుట్టబోయే బిడ్డల కోసం అందరూ ఆలోచించాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు

ఏపీని పూర్తిగా నాశనం చేసిన జగన్ ను ఇంటికి



సాగనంపాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశంజనసేన ప్రభుత్వం ఏర్పాటు కానుందని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరులో శనివారం జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి సహా తన అనుచరులతో కలిసి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఆంధ్రప్రదేశ్ ను పూర్తిగా నాశనం చేసిన జగన్ ను ఇంటికిసాగనంపాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం జనసేన ప్రభుత్వం ఏర్పాటు కానుందని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరులో శనివారం జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి సహా తన అనుచరులతో కలిసి చంద్రబాబు సమక్షంలో తెలు గుదేశం పార్టీలో చేరారు. అనంతరం చంద్రబాబు మా ట్లాడుతూ.. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరికతో నెల్లూరు జిల్లాలో సునాయాసంగా గెలవబో తున్నా మన్నారు.యుద్ధానికి సై అంటూ అంతా ముందు కొస్తు న్నారన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆజా త శత్రు చంద్రబాబు చెప్పారు. ప్రజలకు సేవే ఏకైక ఉద్దే శంతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. 1.గురు చేశారు. నెల్లూరు కార్పోరేషన్ మొత్తం ఖాళీ అయిపోతోందన్నారు..

–వైసీపీ నుంచి వారికి స్వాగతం పలుకుతాం..

వైఎస్ఆర్సిపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికి స్వాగతం పలుకుతున్నామనీ చంద్రబాబు అన్నారు. న్యాయం కోసం పోరాడిన సమర్థ నాయకుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కొనియాడారు. రాజకీయాలకు గౌరవం తెచ్చే వ్యక్తులకు పార్టీలోకి స్వాగతిస్తున్నాన్నారు. రాష్ట్రరాజకీయాల్లో సింహపురి రాజకీయాలకు ఎప్పుడూ ప్రత్యేక్రమేనని చెప్పారు. ప్రశ్నించిన వారిని వేదించడమే జగన్ పని అన్నారు. ప్రజా సేవకు అంకితమైన ఎవరినైనా పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు. ఆహంకారంతో రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశారని విమర్శించారు. జగన్ విధానాలు సచ్చకే స్వంత ఏంపీలు, ఎమ్మెల్యేలు తిరుగు బాటు చేసే పరిస్థితికి వచ్చారని చెప్పారు. విశాఖపట్ల ణాన్ని దోచేసిన వ్యేక్తిని వైఎస్ఆర్సీపీ నెల్లూరుకు పంపు తుందని విజయసాయి రెడ్డిపై చంద్రబాబు విమర్శలు చేశారు.

–విశాఖలో దోచేసిన వ్యక్తి నెల్లూరుకు..

ఇది ప్రారంభం మాత్రమే. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతోనే ఉద్ధృతమైన తిరుగుబాటు మొదలవుతుంది. వైకాపా నాయకులు రోడ్డుమీద తిరగాలంటే భయపడే పరిస్థితి వస్తుంది. ఇప్పటివరకు విశాఖను దోచేసిన వ్యక్తిని నెల్లూరుకు పంపిస్తున్నారు. అక్కడ మొత్తం ఊడ్చేశారు.. ఇప్పుడు నెల్లూరుకు వస్తే ఇక్కడా ఏమీ మిగలదు. తనకు ఎవరూ ఎదురు ఉండొద్దనే నియంతృత్వ ధోరణిలో జగన్ ముందుకెళ్తున్నారు. దోచుకున్న డబ్బుతో ఎక్కడ పడితే అక్కడ సిద్ధం.. సిద్ధం.. అని ఫ్లెక్సీలు, హోర్డింగ్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. మొదట్లో సిద్ధం అంటే అర్థం కాలేదు. ఆ తర్వాత ఆలోచిస్తే... ఓడిపోయేందుకే జగన్ 'సిద్ధం' అని అంటున్నట్లు అర్థమైంది.

–జగన్.. హూ కిల్డ్ బాబాయ్ అని నీ సోదరి అడుగుతోంది..

హూ కిల్డ్ బాబాయ్.. అని నీ సోదరి అడుగుతోంది జగన్.. సమాధానం చెప్పండి. వివేకా హత్య కేసును ఎందుకు తేల్చలేదని సునీత ప్రశ్నించారు. బాబాయ్ హత్యపై సమాధానం చెప్పేందుకు సిద్ధమా అని జగన్కు సవాల్ విసురుతున్నా. ధైర్యంగా మాట్లాడితే ఆమెపైనా కేసులు పెట్టి వేధిస్తారా? నేర స్వభావం ఉన్న వ్యక్తులు ఎలాంటి నీచానికైనా దిగజారుతారు. జనసేనతో పొత్తు పెట్టుకుంటే వైకాపాకు నిద్ర పట్టడం లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పోరాడాలనుకుంటే వాళ్లకు బాధేంటో? కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి చలికాచుకునే రకం వాళ్లు. అలా చేసి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారు. ఒక్క ఛాన్స్ అని చెప్పి అధికారంలోకి వచ్చి అందరినీ వేధించారు. తెదేపాకు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంది. రాజకీయ రౌడీలను నిమిషంలోపే అణచివేసే శక్తి తెదేపాకు ఉంది" అని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లాలో వైకాపా కీలక నేత వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఆయన సతీమణి ప్రశాంతి రెడ్డి తెదేపాలో చేరారు. నెల్లూరు జిల్లాలో వైకాపా కీలక నేత వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఆయన సతీమణి ప్రశాంతి రెడ్డి తెదేపాలో చేరారు. తెదేపా అధినేత చంద్రబాబు సమక్షంలో వారిద్దరూ పసుపు కండువా కప్పుకొన్నారు. ఇటీవల వైకాపాకు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్రెడ్డితో పాటు నెల్లూరుకు చెందిన పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు తెదేపాలో చేరారు. నెల్లూరు పీవీఆర్ కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భారీగా తెదేపా-జనసేన కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అజాత శత్రువు. ఆయన.. ప్రజా సేవకు మారుపేరు. యుద్ధానికి సై అంటూ అంతా ముందుకొస్తున్నారు. వేమిరెడ్డి రాకతో సునాయాసంగా గెలవబోతున్నాం. ప్రజలకు సేవ చేసే ఏకైక ఉద్దేశంతోనే వేమిరెడ్డి పార్టీలోకి వచ్చారు. నెల్లూరు కార్పొరేషన్ మొత్తం ఖాళీ అయింది. పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నా. రాజకీయాలకు గౌరవం తెచ్చే వ్యక్తులను పార్టీలోకి స్వాగతిస్తున్నా. ప్రశ్నించిన వారిని వేధించడమే సీఎం జగన్ పనిగా పెట్టుకున్నారు. మనమంతా బానిసలం.. ఆయన రారాజు.. అనుకుంటున్నారు. ఎవరైనా ఆయన్ను వ్యతిరేకించినా.. చేసింది తప్పని చెప్పినా.. ఇక వారి పని అయిపోయినట్లే. అలా ప్రశ్నించినందుకే సొంత పార్టీ నేతలకు సైతం వేధింపులు తప్పలేదు. సీఎం జగన్ అవలంబిస్తోన్న తీరును చూస్తే చాలా బాధేస్తోంది. వ్యక్తులు, ప్రజాస్వామ్యానికి గౌరవం ఇచ్చే పార్టీ తెదేపా. అహంకారంతో ఇష్టానుసారం రాష్ట్రాన్ని నాశనం చేసిన వ్యక్తిని ఇంటికి పంపించాల్సిన సమయం వచ్చింది. ఆ బాధ్యత మన అందరిపైనా ఉంది. ఇది ఏ ఒక్కరి కోసమో కాదు. ఐదు కోట్ల ప్రజానీకం, భావితరాల భవిష్యత్తు కోసం జగన్ గద్దించాలన్నారు. రాష్ట్ర ప్రజలపై ఎలాంటి గౌరవం లేని వ్యక్తి సీఎంగా ఉండేందుకే ఏమాత్రం అర్హత లేదు. ఆయన విధానాలు నచ్చక వాళ్ల నేతలే పార్టీకి బైబై అంటున్నారు. కార్యకర్తలు తిరుగుబాటు చేసే పరిస్థితికి వచ్చారు. ఈ ముఖ్యమంత్రికి భంగపాటు తప్పదు. వెయ్యి శాతం చెబుతున్నా.. రాష్ట్రంలో రాబోయేది తెదేపా-జనసేన ప్రభుత్వమేనని ఆయన తెలిపారు.**

ప్రజాప్రశ్న ఆదివారం 3 ఫిబ్రవరి 2024

# బడి పిల్లలా.. పని మనుషులా..?





**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సాధారణంగా అయితే.. పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా బుద్ధులు బోధించాలి. అంతే కాకుండా ఆటలు, పాటలంటూ ఇతరేతర వాటిని కూడా నేర్పించాల్సి ఉంటుంది. వాటితో పాటు సమాజంపై అవగాహన కూడా కల్పించాలి. అంతే కానీ.. ఇలా పనిమనుషుల్లా మార్చేచి.. సఫాయి పనులు కూడా చేపిస్తామంటే ఎలా మాస్టారూ. ఆంధ్రప్రదేశ్ సీఎం జగనన్న విద్యా రంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది.మోడల్ స్కూల్స్ అంటూ పెద్దఎత్తున ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తోంది. వీటితో పాటు స్కూల్లో నుంచి కాలేజీల వరకు రూపకల్పన కూడా జరుగుతోంది. జగనన్న విద్య కోసం రూ. వేల కోట్లు ఖర్చుపెడుతున్నారని, నాడు నేడు ప?థకం ద్వారా పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారుఅన్ని మౌలిక సదుపాయాలతో పక్కా పాఠశాల భవనాలు నిర్మిస్తూ ముందుకు పోతోంది. ఇదంతా సర్కార్ చెప్తోన్న మాటలు. కానీ.. క్షేత్రస్థాయిలో మాత్రం కొన్ని ప్రాంతాల్లో దానికి భిన్నంగా పరిస్థితులున్నాయి. అందుకు నిదర్శనమే.. ఓజిలి మండలం లోని ఆరిమేనుపాడు గ్రామంలోని జడ్పీహెచ్ఎల్ స్కూల్. ఈ పాఠశాలలో విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకోవటం మాత్రమే కాదు.. సఫాయి కార్యక్రమాలు కూడా చేయాల్సిందే. ఇది ఆ స్కూల్ ఉపాధ్యాయులు హుకూం .మరీ..విద్యార్థులను కూలీలుగా మార్చేశారు ఓజిలి మండలం లోని ఆరిమేనుపాడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు.పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే. బడి పిల్లలచే పాఠశాల శుభ్రత పనులు పాఠశాలలోని చెత్తాచెదారాన్ని శుభ్రపరచడం, చెత్తను ఎత్తు పోయించడం, ఇంకా కొన్ని పనులు విద్యార్థుల చేత పనిచేస్తున్నారు. ఈ తంతు శనివారం ఆరిమేనుపాడు ఉన్నత పాఠశాలలో వెలుగు చూసింది. పాఠశాల పరిశుభ్రతకు వేలాది రూపాయలు ప్రభుత్వం పాఠశాల పరిశుభ్రతకు సిబ్బందిని కేటాయించి పాఠశాలను శుభ్రం చేయిస్తుంది. కానీ ఈ పాఠశాలలో మాత్రం సిబ్బందితో కాకుండా విద్యార్థులచే వెట్టిచాకిరి చేపిస్తూ మండుటెండలు విద్యార్థుల చేత పనులు చేస్తున్నారు.ఉపాధ్యాయులు పిల్లల చేతకి చీపురకట్టలు ఇచ్చి, పర,గడపారులను అందజేసి, వారిచేత గడ్డి చెక్కించడం, చెత్తను ఉడిపించడం, మట్టి తొవ్వించడం, డస్ట్ బిన్ల ద్వారా చెత్త చదారాన్ని బయట ఉన్న రోడ్డు ప్రాంగణంలో పోయించడం చేస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లలు చేత పనిచేయించడం దారుణమని చదువుకోమని బడికి పంపిస్తే ఉపాధ్యాయులు చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులు పిల్లలు ఇచ్చే ఇలాంటి పనులు చేయించడం మంచి పద్ధతి కాదని పలువురు ప్రశ్నిస్తున్నారు . విద్యార్థులను మండుటెండలో పనిచేయించడం అందుకు ఉపాధ్యాయులు వాళ్ళ గదుల్లో కూర్చోవడం పిల్లలను ఎండలో పని చేయించడం ఏంటని స్థానికులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు కొందరు ఉపాధ్యాయులు కొడతారేమోనని భయంతో పనులు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ పాఠశాలలో పిల్లలను మండుటెండలు పనిచేస్తూ కాలక్షేపం చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు సంబంధం లేని పనులు చేయిస్తున్నారు. విద్యార్థులు కూడా తమ అధ్యాపకుల మాట కాదనలేక తప్పని పరిస్థితుల్లో పనులు చేస్తూ అవస్థ పడుతున్నారు. మధ్యాహ్న సమయం కావడం ఎండలు సైతం విపరీతంగా ఉండడంతో విద్యార్థులు అధ్యాపకులు మాటలు విని తప్పని పరిస్థితుల్లో పనులు చేస్తూ ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల మొత్తం శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అధ్యాపకులు, అధికారులు నిర్లక్ష్యం వహించి ఆ పనిని విద్యార్థులతో చేయించడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పిల్లలు చేత పనిచేస్తున్న ఉపాధ్యాయులపై ఉన్నతాధికారులు, చర్యలు తీసుకొని పాఠశాలకు ప్రైవేట్ సిబ్బందిని నియమించి పని చేయించాలని విద్యార్థులు తల్లిదండ్రులు స్థానికులుకోరుతున్నారు.



# యుద్ధానికి సిద్ధం కండి..!

- కిలివేటీ సంజీవయ్యను ఘనవిజయంతో గెలిపించండి
- సూళ్లూరుపేట ఆత్మీయ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి
- వైసీపీ శ్రేణులంతా ఒక్కటే..మీ వెంటే మేమంతా
- అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి ఉంటాం
- మంత్రి పెద్దిరెడ్డికి మాట ఇచ్చిన పేట నేతలు



**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** 2024 ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలని, పార్టీలో ఎన్నో అంతర్గత విభేదాలు ఉన్న వాటిని అన్నిటిని దూరంగా పెట్టి అధిష్టానం ఆదేశాల మేరకు ప్రకటించిన సూళూరుపేట నియోజకవర్గ అభ్యర్థి కిలివేటీ సంజీవయ్యను ఘనవిజయంతో గెలిపించండి అని పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూళ్లూరుపేటలోని టివిఆర్ఆర్ కళ్యాణ మండపంలో పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట, నాయుడుపేట, ఓజిలి, తడ సీనియర్ వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు ఈ సభ దువ్వూరు బాలచందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర నుండి పార్టీని అంటిపెట్టుకుని ఉన్నామని కానీ సులూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కొన్ని విషయాలలో మాకు అడ్డుతగులుతూ టిడిపి వారికి కొమ్ముకాస్తున్నారని తన ఆవేదనను వ్యక్తం చేశారు అలాగే సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి మాట్లాడుతూ మేము సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకి వ్యతిరేకంగా చాలా వరకు పోరాటం చేశాం కానీ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అధిష్టానం ఎవరినైతే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిందో వారికి మద్దతు తెలిపాలని జగన్మోహన్ రెడ్డి స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడంతో పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డిని దృష్టిలో పెట్టుకొని సూళూరుపేట వైసీపీ అభ్యర్థి అయినటువంటి సంజీవయ్యను అఖండ మెజారిటీతో గెలిపించాలని శ్రీమంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎలక్షన్ కిలివేటి సంజీవయ్యకు, నెలవల సుబ్రహ్మణ్యంకు పోటీ కాదని చంద్రబాబు నాయుడుకి జగన్మోహన్ రెడ్డికి జరుగుతున్న యుద్ధమని, ఈ యుద్ధానికి అందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. సూళూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ నాకు తెలిసి నేను ఏ తప్పు చేయలేదని ఒకవేళ ఏదైనా తప్పు చేసి ఉంటే క్షమించండి అని మరీ మరీ ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే దానిని ఖచ్చితంగా ఎమ్మెల్యే సమక్షంలోనే నేను ఏ తప్పు ఉన్నా సరిదిద్దాతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వైసిపి నాయకులు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మస్తాన్ యాదవ్ ఎలా ఉన్నావ్ వెంకటగిరి ఎలా ఉంది

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ని శనివారం మర్యాదపూర్వకంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ కలిశారు.రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నెల్లూరు వి పి ఆర్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. నారా చంద్రబాబు నాయుడు డాక్టర్ మస్తాన్ యాదవ్ పలకరిస్తూ ఎలా ఉన్నావ్ వెంకటగిరి ఎలా ఉందంటూ ఆప్యాయంగా పలకరించారు. వెంకటగిరి నియోజకవర్గాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి గిఫ్ట్ కి అందజేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, డాక్టర్ మస్తాన్ యాదవ్ గారి అభిమానులు, స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న ఆదివారం 3 ఫిబ్రవరి 2024

# శ్రీ ధర్మరాజ స్వామి ఆలయ చైర్మన్ గా బొమ్మిడి



- గూడూరులో నిరాడంబరంగా పాలకమండలి ప్రమాణ స్వీకారం
- సగం మంది మహిళలకు అవకాశం
- పట్టణ పెద్దల సహకారంతో బ్రహ్మోత్సవాలకు ముందడుగు వేస్తాం
- ఆలయ చైర్మన్ బొమ్మిడి శ్రీనివాసులు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలో పురాతన చరిత్ర కలిగిన శ్రీ ద్రౌపతి దేవి సమేత ధర్మరాజ స్వామి వారి దేవస్థాన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం నిరాడంబరంగా నిర్వహించారు. ఆలయంలో కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. 40 లక్షల రూపాయల వ్యయంతో గాలిగోపుర నిర్మాణం, భక్తులకు సౌకర్యాల కల్పన విషయంలో అనేక మార్పులు వంటి అంశాలతో పాటు, వైసీపీ పట్టణాధ్యక్షుడుగా బిసి వర్గానికి చెందిన నేత బొమ్మిడి శ్రీనివాసులు విశేష కృషి చేస్తున్నారు. ఈ సేవలను గుర్తించిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ సూచనలతో, పట్టణ పెద్దల సహకారంతో మరోసారి బొమ్మిడి శ్రీనివాసులు ధర్మరాజు స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1991- 92 మధ్యకాలంలో ధర్మరాజు స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సారి అలాంటి ఉత్సవాలను నిర్వహించేందుకు పెద్దల సహకారంతో ముందుకు సాగాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. గతంలో ఆలయ నిధులతో దుకాణ సముదాయాన్ని నిర్మించారు. తాజాగా 40 లక్షల వ్యయంతో గాలి గోపుర నిర్మాణం పూర్తి చేశారు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భాగంగా పాలక మండలిలో కూడా సగం మంది మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా ధర్మరాజు స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ గూడూరు పుర ప్రముఖుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. మరోసారి సేవ చేసుకునేందుకు ఆలయ పాలకమండలి చైర్మన్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైకాపా కేంద్ర పాలక మండలి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ, నాయకులు కోడూరు మీరా రెడ్డి, నాశిన నాగులు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పుర ప్రముఖుల సమన్వయంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో వెలిసి ఉన్న శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానం నూతన పాలక మండలికి పాలక మండలి చైర్మన్ గా బొమ్మిడి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా గుబ్బా నరసింహారావు, దవ్వూరు వినయ్ కుమార్ రెడ్డి, మందిపాటి శ్రీనివాసులు, శోధింబాక సంపూర్ణ, రాపూరు శాంతి, కుడుముల శ్రీవాణి, బండి విజయ, పల్లం వెంకటం తృమ్మను నియమిస్తూ దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ అ య్యాయి. ఈఓ ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.





## ఓజిలి ఎస్సై రవిబాబును మర్యాదపూర్వకంగా కలిసిన యద్దల

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రవిబాబును శనివారం ఓజిలి మండలం వైకాపా సీనియర్ నాయకులు యద్దల ధనుంజయ రెడ్డి,తేదేపా యువ నాయకులు మల్లికార్జున్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## టెంకాయ తోపు వద్ద రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సును లారీ ఢీకొని 40 మందికి తీవ్ర గాయాలు



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు- తిరుపతికి వెళుతున్న బస్సు బోల్తా 40 మందికి తీవ్ర గాయాలు శ్రీకాళహస్తి ప్రభుత్వాస్పత్రికి తరలింపు. శ్రీకాళహస్తి వైపు నుంచి నెల్లూరు వైపుకు వెళుతున్న లారీ అతి వేగంగా రావడంతో తప్పించబోయి బస్సు బోల్తా.బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 40 మంది ప్రయాణికులకు గాయాలు.క్షతగాత్రులను శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపుఎవరికీ ప్రాణాపాయం లేదనీ సమాచారం...

# ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలు అనుసరించాలి



- కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి డాక్టర్ జి. లక్ష్మీశ
- ఈఎస్ఎంఎస్, సి విజిల్ యాప్, ఈవిఎం వినియోగంపై అవగాహన

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి మార్గదర్శకాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 నిర్వహణకు నామినేషన్ ప్రక్రియ మార్గదర్శక ప్రణాళికపై, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, సి-విజిల్, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ తదితర అంశాలపై ఈవిఎం పై అవగాహన కల్పించి, పోలింగ్ కేంద్రాల మార్పులు, ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు తదితరాలపై వివరించి నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహణ కొరకు చర్యలు చేపడుతున్నట్లు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ వివరించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఈఆర్ఓ లతో కలసి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 తుది జాబితా అభ్యంతరాలపై మరియు ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ%శీ%గా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 లో పాల్గొనే అభ్యర్థుల ఎన్నికల వ్యయం కొరకు ప్రత్యేక బ్యాంకు అకౌంట్, చెక్ బుక్ లను నామినేషన్ వేసే ముందు రోజు లోపు తప్పక కలిగి ఉండాలి అని తెలిపారు. జిల్లాలో 61 పోలింగ్ స్థానాల మార్పుకు, 80 పోలింగ్ కేంద్రాల పేరు విధానం మార్పు, ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు 6 కొరకు చీఫ్ ఎలెక్టోరల్ అధికారి కార్యాలయంకు ఆమోదం కొరకు పంపడం జరుగుతుంది అని తెలిపారు. హోమ్ ఓటింగ్ కు వయసు 85 సం. లకు పై బడిన, పోలింగ్ కేంద్రాలకు రాలేని వారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో సీజర్ చేసిన డబ్బు తదితరాల వాటి వివరాలను ఒకే కామన్ యాప్ ఈఎస్ఎంఎస్ (ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్) నందు సంబంధిత శాఖలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈఎస్ఎంఎస్ అంశంపై, సి-విజిల్, ఈ వి ఎం వాడకం పై సంబంధిత నోడల్ అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. సి-విజిల్ యాప్ ఎవరైనా వారి మొబైల్ లో ఇన్స్టాల్ చేసుకుని ఏదేని ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై టెక్స్ట్, దృశ్య, శ్రవణ విధానంలో కంప్లైంట్ చేయవచ్చని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెంచల కిషోర్, ఈ ఆర్ ఓ లు అదితి సింగ్, కిరణ్ కుమార్, రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, చంద్రముని, కోదండ రామిరెడ్డి, అదనపు ఎస్పీ రాజేంద్ర, ట్రైనింగ్ నోడల్ అధికారి రామ్మోహన్, ఎన్ఐసి అదనపు డిఐఓ వేంకటేశ్వర రావు, ఎస్సిసి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సి విజిల్ నోడల్ అధికారి ప్రసాద రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డికి అభినందనలు తెలిపిన నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసేందుకు వైఎస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు, నెల్లూరు జిల్లా వాసి వేణంబాక విజయసాయిరెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు. నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా నియమితులైన రాజ్యసభ సభ్యులు వేణంబాక విజయసాయిరెడ్డిని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఒంగోలు నగరంలో నిర్వహించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 4వ సిద్ధం సభ నిర్వహణ ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర మంత్రులు కాకాని గోవర్ధన్ రెడ్డి, అంబటి రాంబాబు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి తదితరులతో కలిసి రీజనల్ కో-ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వేణంబాక విజయసాయిరెడ్డిని కలసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు ఎంపీ స్థానం నుండి వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో జిల్లా వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలలో నూతన ఉత్సాహంతో ఫుల్ జోష్ గా మారింది. ఇక ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2019లో వచ్చిన ఫలితాలే 10 కి 10 సీట్లు వైసీపీ ఖాతాలోకి 2024 ఎన్నికల్లో కూడా పునరావృతం అవుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రజాప్రశ్న ఆదివారం 3 ఫిబ్రవరి 2024

# రైతుల భూవివాదాల పరిష్కారం దిశగా ఏపి ల్యాండ్ టైట్లింగ్ చట్టం-2023

- కమిషనర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిద్ధార్థ జైన్
- రైతులకు భూమిపై వివాదరహిత యాజమాన్య హక్కు కల్పించడమే ఏపి ల్యాండ్ టైట్లింగ్ చట్టం-2023
- ముఖ్యమంత్రి సలహాదారు అజయ్ కల్లాం
- రైతుల భూసమస్యల పరిష్కార దిశగా రీ సర్వే ప్రక్రియ
- జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్




**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూవివాదాల పరిష్కార దిశగా ఏపి ల్యాండ్ టైట్లింగ్ చట్టం -2023 ను తీసుకొని రావడం జరింగిందని కమిషనర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిద్ధార్థ జైన్ తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని సావేరి అతిథి గృహంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై అజయ్ కలామ్ గౌ. ముఖ్య మంత్రి సలహాదారు, సిద్ధార్థ జైన్ కమిషనర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ కలిసి రైతులు, రెవెన్యూ అధికారులు, అడ్వకేట్స్ , పోలీసు శాఖ వారి కి ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ చట్టం -2023 పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ%శీ% రైతుల భూవివాదాల పరిష్కార దిశగా ఏపి ల్యాండ్ టైట్లింగ్ చట్టం -2023 ను తీసుకురావడం జరింగింది అని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఈ చట్టం ద్వారా భూ యాజమాన్య వివాదాలు పరిష్కరించి భూ హక్కులపై రైతులకు పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలు, మోసాలు విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో వివాదాలకు అవకాశం లేకుండా చేయడమే లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించే దిశగా మొట్టమొదటి కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. బ్రిటిష్ వారి కాలంలో భూ రికార్డులో సక్రమంగా నిర్వహించకపోవడం ఆ రికార్డులను ఆధునికరించడంలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి అని తెలిపారు. ఈ కారణం చేత భూ యాజమానులు భూమి మీద సంపూర్ణ హక్కులు భూ కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టం వివిధ వర్గాలకు ప్రయోజనం చేకూరు తుందని అన్నారు. స్వాతంత్రం అనంతరం భూ సంస్కరణలో భాగంగా ఎస్టేట్, ఇనాం వ్యవస్థ ద్వారా రైతులకు భూపత్రాలు ఇవ్వడం జరిగిందని, తదనంతరం 1989 సంవత్సరంలో రోర్ యాక్ట్ ద్వారా పాస్ బుక్ మరియు టైటిల్ డీడ్ ఇచ్చి రైతులకు హక్కు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము రీ సర్వేలో భాగంగా ఎయిర్ క్రాఫ్ట్, రోవర్ వంటి ఆధునిక టెక్నాలజీ ద్వారా ప్రతి భూ సరిహద్దును జియో రిఫరెన్స్ చేసి రైతులకు భూ హక్కు పత్రంలను జారీ చేసే విధానాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపా రు. కావున ఈ చట్టం ద్వారా భూమిపై కచ్చితమైన టైటిలింగ్ వలన భూ యాజమాన్యానికి భద్రత పెరుగుతుందన్నారు. మొత్తం టైటిల్ రికార్డు లుసురక్షితమైన ఆన్లైన్ సిస్టం లో నిల్వ చేయబడి మొబైల్ ఫోన్లు లో రైతుల భూ సరిహద్దును చూసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి సలహాదారు మాట్లాడుతూ.. పాత భూ రికార్డులకు స్వస్తి పలికి రైతుకు శ్వాశత హక్కులు కల్పించే దిశగా .. ఎ పి ల్యాండ్ టైట్లింగ్ చట్టం -2023 ను అమల్లోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. రైతులకు భూ వివాదా లను పూర్తిగా పరిష్కరించడమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం లో ఈరో జు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆధునిక టెక్నాలజీతో రికార్డులు తారుమారు కాకుండా చూడవచ్చు అని తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కార దిశగా రీసర్వే ప్ర క్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. రాష్ట్రంలోనే మొదటి సారిగా ఏపీ ల్యాండ్ టైట్లింగ్ చట్టం -2023 ను తీసుకుని రావడం జరిగిం దని తెలిపారు. రైతులకు భూ వివాదాల నుంచి పరిష్కారం కోసం చూపా లనే ఉద్దేశంతో ఈ చట్టం వచ్చిందన్నారు. సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్, ముఖ్యమంత్రి సలహాదారు, కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ రైతుల శాశ్వత భూ సమస్యల పరిష్కార నిమిత్తం ఎ పి ల్యా ండ్ టైట్లింగ్ చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించడం చాలా సంతో షంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుల భూ వివాదాలకు సంబం దించిన అడిగిన సందేహాలకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చూపేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ పెంచల్ కిషోర్,తిరుపతి ఆర్ డి ఓ నిశాంత్ రెడ్డి, ఎ డి సర్వేయర్ అధికారి జయరాజ్, తాసిల్దారులు, డిప్యూటీ తాసిల్దారులు, వీఆర్వోలు , విలేజ్ సర్వేయర్లు, రైతులు, బ్యాంకింగ్ అధికారులు, పొలిసు శాఖాదికరులు, పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిక దైవ నిర్ణయం

- రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- ఎంపిగా గెలిపించాలని కోరిన విపిఆర్

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీలో చేరాలన్నది దైవ నిర్ణయమని, చంద్రబాబు స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని పనులు చేస్తానని తెలుగుదేశం పార్టీలో చేరిన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రసంగించారు. ప్రజలకు ఎక్కువగా సేవ చేయాలంటే ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని మిత్రులు కోరగా రాజకీయాల్లోకి ప్రవేశించా%ౌ% ప్రస్తుతం తాను తెలుగుదేశం పార్టీలో చేరాలన్నది దైవ నిర్ణయమని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో టిడిపిలో చేరిన ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చంద్రబాబు స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తానని, నెల్లూరు ఎంపిగా పోటీ చేస్తున్నానని, ప్రజలు తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## టిడిపి తీర్థం పుచ్చుకున్న కనుమూరు హరిచంద్ర రెడ్డి






- చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న
- ప్రముఖ పారిశ్రామికవేత్త కనుమూరు హరిచంద్ర రెడ్డి
- కండువగప్పి పార్టీలో ఆహ్వానించిన చంద్రబాబు నాయుడు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ప్రముఖ పరిశ్రమకవేత్త వైకాపా సీనియర్ నాయకులు కనుమూరు హరిచంద్ర రెడ్డి శనివారం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అధ్యక్షతన చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నారా చంద్రబాబునాయుడు పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలోకి రావడం పట్ల చంద్రబాబు నాయుడు హర్షణ వ్యక్తం చేశారు. గూడూరు నియోజకవర్గం తెదేపా గెలుపే లక్ష్యంగా పాశం సునీల్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తేదేపా గెలుపు కుకృషి చేస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ప్రజాప్రశ్న
ఆదివారం 3 ఫిబ్రవరి 2024

# రీసర్వే మూడవ విడత, ఎంఎస్ఎమ్ ఈ సర్వేపై... ప్రణాళికా బద్ధంగా నిర్దేశిత గడువులోపు పురోగతి సాధించాలి



- జిల్లాలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులు శత శాతం పంపిణీ జరగాలి
- జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** మూడవ విడత రీ సర్వే, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, కరువు మండలాల్లో ఉపాధి హామీ పథకం అమలు, త్రాగు నీటి ఎద్దడి రాకుండా తీసుకుంటున్న చర్యలు తదితర సంబంధిత అంశాలపై ప్రణాళికా బద్ధంగా పని చేసి నిర్దేశిత గడువులోపు పురోగతి సాధించాలి అని, ఆరోగ్యశ్రీ కార్డులు శత శాతం పంపిణీ జరగాలని, జిల్లాలో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం సిఎస్ క్యాంపు కార్యాలయం విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో ఫేజ్ -3 రీ సర్వే, ఇనామ్ మరియు ఫ్రీ హోల్డ్ ఆఫ్ అసైన్డ్ భూములు, పేదలందరికీ ఇళ్ళు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్, పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖపై కరువు మండలాల్లో ఉపాధి హామీ పథకం అమలు, వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా తీసుకుంటున్న చర్యలు, వైద్య ఆరోగ్య శాఖ మరియు కుటుంబం సంక్షేమ%శీ% కు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష, సంతృప్త స్థాయిలో అర్హులైన అందరికీ ఆరోగ్యశ్రీ కార్డుల డిస్ట్రిబ్యూషన్, పరిశ్రమలకు భూ కేటాయింపు పెండింగ్ అంశాలు, ఎంఎస్ఎంఈ క్లస్టర్ ఏర్పాటు పురోగతి, ధాన్యం సేకరణ, పల్స్ పోలియో అంశాలపై కలెక్టర్ల స్పందన వంటి పలు అంశాలపై సంబంధిత కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ మూడవ దశ రీ సర్వే, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, కరువు మండలాల్లో ఉపాధి హామీ పనులు షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సరిపడా గుర్తించాలని, త్రాగు నీటి ఎద్దడి వచ్చే కరువు మండలాలను గుర్తించి వాటిలో నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు ప్రణాళికా బద్ధంగా పని చేసి నిర్దేశిత గడువులోపు పురోగతి సాధించాలి అని, ఎలాంటి అలసత్వం ఉండరాదని అన్నారు. ఎంఎస్ఎమ్ఈ సర్వే, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని సూచించారు. రోజువారీ ధాన్యం ధరలు సిఎం యాప్ లో అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. క్యాన్సర్ సర్వే ఎంపిడిఓ యంత్రాంగం వాలంటీర్లు రెండు గృహ సందర్శనలు చేసేలా వేగవంతం చేయాలనీ, ఎఎన్ఎం గృహ సందర్శన చేసి టెస్టింగ్ లు షెడ్యూల్ మేరకు జరిపేలా చూడాలని ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కార్డులు శతశాతం పంపిణీ చేసి ఈ కెవైసి అప్డేట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ ప్రతి కుటుంబం డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకుని అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. రేపు నేషనల్ ఇమ్యునైజేషన్ డే జిల్లాలో పల్స్ పోలియో విజయవంతానికి కృషి చేయాలని, అన్ని వర్గాల వారు ఇందుకు సహకరించాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, పథక సంచాలకులు డ్వామా శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి జయరాజ్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి శంకర నారాయణ, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త రాజశేఖర్ రెడ్డ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధైర్యంగా పోరాడే వ్యక్తి నారాయణ

- నారాయణ ఎవరికి భయపడరు
- ఎన్నో ఇబ్బందులు పెడుతున్న వైసీపీ నేతలు
- తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది




**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ హాల్ లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు టీడీపీలో చేరిక సందర్భంగా భారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విచ్చేశారు. చంద్రబాబుకు వీపీఆర్‌తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ టీడీపీ అగ్రనాయకులతో కలిసి ఘనస్వాగతం పలికారు. సభావేధికపై ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబుతో కలిసి నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పలు అంశాలపై మాట్లాడారు. ఈ క్రమంలో మాజీ మంత్రి, నెల్లూరు నగర సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ గురించి ఆయన ప్రస్తవించారు. మృదుస్వభావి అయిన నారాయణ లాంటి వ్యక్తిని వైసీపీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెడుతున్నారో మీరందరూ చూస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. కానీ నారాయణ కూడా అందుకు ధీటుగా ఒకటే ఆలోచించారని చెప్పారు. తాను ఏ తప్పు చేయను.. చేయబోనని... తాను పోరాడుతూనే ఉంటానని ధైర్యంగా నిలబడిన వ్యక్తి నారాయణ అని కొనియాడారు. ఎవరేమి చేసుకున్నా ప్రజాసంక్షేమం, నెల్లూరు అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళుతున్నారని ప్రసంశించారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి నారాయణను గెలిపించుకుని వారందరికీ తగిన బుద్ధి చెప్పాలన్నారు.

# ఘనంగా వాటంబేడు శివ కుమార్ జన్మదిన వేడుకలు



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ వాటంబేడు శివకుమార్ జన్మదిన వేడుకలు ఇందిరమ్మ కాలనీలోని ఆయన నివాసంలో స్థానిక యువత మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పైగాల శంకర్, గట్టుపల్లి రత్న కుమార్, తోట సుబ్బారావు, ఎం. శివ, వెంకటేశ్వరులనాయుడు, వెంకటేశ్వర్లు ఆచారి, కాలే బాబు, కాలే వేంకటేశ్వర్లు, తిరుమలేష్, ప్రసాద్, కాలే వెంకీ పాల్గొన్నారు.

# బ్రాహ్మణ కర్మక్రతువుల భవనం ప్రారంభించిన అనీల్ కుమార్



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులోని పి. టి. రంగరాజన్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ పక్కన 40 లక్షల రూపాయలతో నిర్మించిన బ్రాహ్మణ కర్మక్రతువుల భవనాన్ని శనివారం నగర ఎమ్మెల్యే అనీల్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఆ భవనంలో అవసరమైన ఫ్రీజర్స్, ఇతర వస్తువులను తన సొంత నగదుతో త్వరలోనే సమకూరుస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా అనీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బాలాజీ నగర్, చుట్టుపక్కల ప్రాంతాల్లో వేల మంది పేద, మధ్య తరగతి బ్రాహ్మణులు అద్దె నివాసాల్లో ఉంటున్నారని, ఆయా కుటుంబాల్లో ఎవరైనా కాలం చేస్తే పార్థివ దేహం పెట్టుకునే విషయంలో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయం తన దృష్టికి రాగానే 8 నెలల క్రితం కర్మక్రతువుల భవనానికి శంఖుస్థాపన చేశానని, నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ భవనంలో అవసరమైన అన్నీ వస్తువుల తానే సొంత నగదుతో సమకూరుస్తానని అనీల్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓజిలి హైవేపై రెండు కంటైనర్లు ఢీ

- ప్రమాదంలో డ్రైవర్ కు గాయాలు




**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి 5వ నంబర్ జాతీయ రహదారి పెదపరియ క్రాస్ రోడ్డు వద్ద తెల్లవారుజామున రెండు కంటైనర్లు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.
పోలీసులు సంఘటన స్థలాల చేరుకుని క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చెన్నై నుంచి ఒంగోలు వెళ్ళుతున్న లారీ కెఎ.51ఎజె 2408 లారీ ని వెనుక నుంచి మరో లారీ ఎపి 05 టియం 5439 లారీ వాహనం ఢీకొందని తెలిపారు. కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు ఓజిలి పోలీసులు తెలిపారు.